


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 11 నవంబర్ 2024 4 పేజీలు




# క్షీణిస్తున్న 'ముషాయిరా' సంస్కృతి

- కవులు సరళమైన రచనలు చేయాలి
- రాజకీయ నాయకులను నవ్వుతూ కవిత్వంలో విమర్శించే ఆయుధమే ముషాయిరా
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**సూర్య, నిజామాబాద్**

ముషాయిరా సంస్కృతి క్షమిస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. ముషాయిరా (కవిత్వం) కార్యక్రమాలకు యువత దూరంగా ఉంటుందని, కవులు యువతను దృష్టిలో పెట్టుకొని ముసాయిరా రాయాలని సూచించారు. ఉత్పత్తి చేయబడిన కవిత్వం మునపటి కంటే సరళంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన ముసాయిరా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఇప్పుడు ముషాయిరాలకు రచించిన కవిత్వ పుస్తకాలకు ప్రోత్సాహం లేదని, ఈ రోజుల్లో ముషాయిరా కార్యక్రమం నడుస్తుంటే హాళ్లు నిండడం లేదన్నారు. కవులు కూడా సరళమైన రచనల కోసం గుర్తుంచుకొని ముసాయిరా సరలంగా ఉండాలని సూచించారు. కవి ఇక్బాల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటం (మిగతా 2లో)

## సంక్షేమ పథకాలు అందించేందుకు

# సమగ్ర సర్వే

**- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే**



**సూర్య రెంజల్ :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అందించేందుకై ఇంటింటా సమగ్ర సర్వేను చేపట్టడం జరుగుతుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో చేపడుతున్నటువంటి ఇంటింటి సమగ్ర సర్వే పనితీరును ఆయన పరిశీలించారు. సర్వే చేపడుతున్న అధికారులతో మరియు కుటుంబీకులతో ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సర్వే విషయంలో ప్రజలు ఎటువంటి అనుమానాలకు గురికి కావలసిన అవసరం లేదన్నారు. సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను చేపట్టడం జరుగుతుందన్నారు. సర్వే కోసం జారీ చేసిన అంశాలపై ఇటువంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరణతో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, డైరెక్టర్ కుర్మ శీను, కాంగ్రెస్ నాయకులు సాయిబాబాగౌడ్, సాయ రెడ్డి, ధనుంజయ్, ఓడ్డెక్కమోహన్,లచ్చువార్ నితిన్, ఇంద్రరెడ్డి, వెంకట్,హన్మండ్లు,వేణు షబ్బీర్, రవి, సాయిలు, సమీ, సాయినాథ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తప్పిదాల్లేకుండా

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య, నిజామాబాద్**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ఇలాంటి తప్పిదాలు లేకుండా వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలతో పాటు నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ రతెలిపారు. ఆదివారం సమగ్ర సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిరక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజిస్తూ 175ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్, 10మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామన్నారు. సర్వే నిర్వహిణ తీరుపై శిక్షణ ద్వారా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల (మిగతా 2లో)



# హర్యానా గవర్నర్‌కు స్వాగతం పలికిన బోధన్ ఎమ్మెల్యే

**సూర్య రెంజల్ :**

కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి సందర్శనకు విచ్చేసినటువంటి హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆదివారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా హర్యానా గవర్నర్ కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి (మిగతా 2లో)



## అఖిలాండ కోటి బ్రాహ్మాండ

# నాయకుని ఎదుర్కోలు

**సూర్య,భీమ్‌గల్**

బ్రహ్మోత్సవం ఇది బ్రహ్మోత్సవం అఖిలాండ కోటి నాయకుని బ్రహ్మోత్సవం అంటూ అర్చక కుటుంబాలు, భక్తజన బృందం నృత్యాలు చేశారు. బుక, గులాలు, బొట్టు, పసుపు చల్లుకుంటూ గంతులేశారు. నిజామాబాదు జిల్లా భీమ్‌గల్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన నింబాచల క్షేత్రంపై శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన (మిగతా 2లో)





సూర్య www.suryaa.com
సోమవారం 11 నవంబర్ 2024

# అఖిలాండ కోటి బ్రాహ్మాండ నాయకుని ఎదుర్కోలు

(మొదటి పేజి తరువాయి)

ఘట్టం అయిన కల్యాణ మహోత్సవానికి ముందు శ్రీ లక్ష్మీ నరసింహుల ఎదుర్కోలు కార్యక్రమం ఆదివారం క్షేత్రం పై నిర్వహించారు. ఉదయం స్వామి వారి గర్భాలయం లో మూల విరాట్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వర్ణాలంకార భూషితులైన శ్రీ లక్ష్మీ నృసింహుల ఉత్సవ విగ్రహాలను మంగళవాయిద్యాల మధ్య గర్భాలయం నుండి కల్యాణ మండపం లోకి పుష్ప మాలికలచే అలంకరించిన పల్లకిలో తెచ్చారు. అఖిలాండ కోటి బ్రాహ్మండ నాయకుడైన శ్రీ నృసింహుని గుర్రపు సేవపై అలంకరించారు. కల్యాణ మండపం మొదలుకొని పుష్కరిణి పుర వీధులలో ప్రదక్షిణ చేయించి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్వామిని ఉంచారు. దేవ దేవి అయిన శ్రీ లక్ష్మీ అమ్మవారిని పల్లకిలో స్వామి చెంతకు ఎదురుగా తీసుకొచ్చారు. స్వామి కి ప్రదక్షిణ చేయించి బుక, గులాలు చల్లి ఇద్దరిని సరి సమానముగా కల్యాణ మండపం వరకు ఎదుర్కొన్నారు. ఎదుర్కోలు కార్యక్రమం లో అర్చకులు, వారి కుటుంబ సభ్యులు, భక్తజన బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎదుర్కోలు సందర్బంగా నింబాచల క్షేత్రం గోవింద నామ స్మరణతో దద్దరిల్లింది.

**నేడు శ్రీ లక్ష్మీ నరసింహుల కళ్యాణం**

ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహుల కల్యాణ మహోత్సవ వేడుకలు నేడు నిర్వహించనున్నారు. అఖిలాండ కోటి బ్రాహ్మండ నాయకుని కల్యాణ మహోత్సవ వేడుకలు కనులారా తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. కల్యాణ వేడుకలకు ఆలయ ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**పోలీస్ బందోబస్త్**

భీమ్‌గల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఉత్సవాల సందర్బంగా బందోబస్త్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం అయిన కళ్యాణం, రథోత్సవం, ముగింపు సందర్బంగా ప్రత్యేక బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు.

# త్రివేణి సంగమ గోదావరిని సందర్శించిన హర్యానా గవర్నర్

## - బండారు దత్తాత్రేయ - కందకుర్తిని పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు కృషి

**సూర్య రెంజల్ :**

తెలంగాణ ప్రసిద్ధి చెందినటువంటి త్రివేణి సంగమ గోదావరిని హర్యానా రాష్ట్ర గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ సందర్శించారు. ఆదివారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరిని సందర్శించి, పూజ కార్యక్రమాలను నిర్వహించి, గోదావరి నదికి మహా హారతిని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నటువంటి త్రివేణి సంగమ గోదావరిని సందర్శించడం ఎన్నో జన్మల పుణ్యఫలమని అన్నారు. తెలంగాణలోని



మారుమూల ప్రాంతమైనటువంటి కందకుర్తిలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవర్ పూర్వీకుల జన్మస్థలం కావడంతో పాటు ఇక్కడ ఎన్నో చరిత్రలు కలిగిన స్థలాలు ఉన్నాయన్నారు. గోదావరి నదీ పరవాక ప్రాంతంలో శ్రీరాముడు పయనించిన సమయంలో శివలింగాన్ని ఏర్పాటు చేసి, పూజ కార్యక్రమాలు నిర్వహించాలని ఇక్కడ శ్రీరామ మందిరం పాలరాతి శిల్పాలతో ఏర్పాటు చేయటం ఎంతో గొప్పదనం అన్నారు. అనంతరం ఆలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన వెంట కందకుర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు సీతారాం త్యాగి మహారాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్, రాష్ట్ర నాయకులు గంగారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, గంగా హారతి జిల్లా అధ్యక్షులు రచ్చ తిరుపతి, బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు గోపి, రాజు, ఆర్ఎస్ఎస్ నిర్వాకులు, కందకుర్తి గ్రామ ఆలయ కమిటీ, గోదావరి ఆలయ కమిటీ నిర్వాకులు, ఆర్ఎస్ఎస్- బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర జనాభాలో మాల కమ్యూనిటీది రెండవ స్థానం

## - 30 లక్షల మంది జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారు - మాల జాతి ఐక్యతను చీల్చడానికి కుట్రలు : ఎమ్మెల్యే వివేక్

**సూర్య, నిజామాబాద్**

తెలంగాణ రాష్ట్ర జనాభాలో మాల కమ్యూనిటీ రెండవ స్థానంలో ఉందని, 30 లక్షల జనాభా ఉన్నప్పటికీ తక్కువ చూపిస్తున్నారని ఎమ్మెల్యే వివేక్ అన్నారు. మానవజాతి ఐక్యతను చేయడానికి కుట్ర జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నగరంలో మాల ఆత్మీయ సభ జరిగింది. సభకు హాజరైన వివేక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించానని, ఎవరికి భయపడలేదని అన్నారు. ఈడి, ఇన్కమ్ టాక్స్ దాడులతో భయపెట్టడానికి ప్రయత్నించారు. ఉద్యమం నుంచి బయటకు వస్తే కేంద్రంలో మంత్రి పదవి ఇస్తామన్నారని తెలిపారు. సీఎంగా



కేసీఆర్ ఉన్నప్పుడు నాఫ్యాక్టరీ మూసి వేయించారని, వి6 ఛానల్ ను టార్గెట్ చేసి న్యాయబద్ధంగా రావలసిన రూ.150 కోట్ల యాడ్స్ నగదు ఆపారని ఆరోపించారు. నామీద ఎప్పటికీ ఎలాంటి ప్రెజర్స్ పని చేయలేవు. ఇప్పుడు జాతి ప్రయోజనాల కోసం కంకణం కట్టుకున్నానని, మాలల ఎదుగుదలను అణిచివేసే కుట్రలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక మాల జాతిలో అభద్రత నెలకొందన్నారు. వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయ%శీ% కరెక్ట్ కాదని చెప్పానని తెలిపారు. భయం ముసుగు వీడి ధైర్యం చూపాలని, అన్ని రాజకీయ పార్టీలకు మన సత్తా అర్థమయ్యేలా ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 1న హైదరాబాద్లో జరిగే సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు అలుకా కిషన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా నాయకులు నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై పేరుకు పోయిన మట్టి తొలగింపు

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారి పై పేరుకు పోయిన మట్టిని తొలగిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, కన్నె సురేందర్, కమీషనర్ వై. రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని ప్రసిద్ధి చెందిన లింబాద్రి గుట్ట జాతర ను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. జాతర కు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. ప్రధాన రోడ్ల పై పేరుకు పోయిన దుమ్ముతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రోడ్ల ను శుభ్రం చేస్తున్నారు. ప్రత్యేక యంత్రం ద్వారా దుమ్మును తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమం గత మూడు రోజులుగా సాగుతుంది. మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉంది. రోడ్లు శుభ్రం కావడం తో ఇంతకాలం దుమ్ము తో సహవాసం చేసిన వ్యాపారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె. నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సున్నపు ఓంకార్, డ్రైవర్ మధు, దేవిలాల్, విజయ్ కుమార్, వికాస్, జవాన్ రాజన్న పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పెట్రేగిపోతున్న డీజిల్ దొంగలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద, స్థానిక సిద్ధిరామేశ్వర నగర్ దాబా హొటల్ ల వద్ద రాత్రిపూట నిలిపి ఉంచిన లారీల నుండి గుర్తుతెలియని దుండగులు నెంబరు ప్లేటు లేని కారులో వస్తూ వేలాది విలువైన డీజిల్ ను దొంగతనం చేస్తున్నారు. ఇటీవల సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో దాబా హొటల్ వద్ద మూడు రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు పదివేల విలువచేసే డీజిల్ ను దొంగతనం చేశారు. తాజాగా స్థానిక టోల్ ప్లాజా వద్ద నిలిపి ఉంచిన లారీ నుండి ఆదివారం తెల్లవారుజామున 3 వందల లీటర్ల డీజిల్ ను గుర్తుతెలియని దుండగులు సినీ పక్కిలో ఎత్తుకెళ్లారు. దుండగులు డీజిల్ ఎత్తుకెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. కారుకు సంబంధించిన నెంబర్ ప్లేటు లేకపోవడంతో పోలీసులు డీజిల్ దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. లారీల యజమానులు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సాయికుమార్ చెప్పారు.

# క్షీణిస్తున్న 'ముషాయిరా' సంస్కృతి

(మొదటి పేజి తరువాయి)

చివరి దశలో అతను ప్రజాదరణ పొందాడని, సాధారణ కవిగా పరిగణించబడ్డాడని అన్నారు. కొన్ని సాహిత్య వర్గాలలో అత్యుత్తమమైన వ్యక్తిగా ప్రశంసించబడ్డాడని తెలిపారు. ఇక్బాల్ తన కఠినమైన ఉర్దూ పద్యాలకు కాదని, సరళమైన సారే జహాన్ సే అచ్చా, హిందుస్థాన్ హమారా కోసం ప్రసిద్ధి చెందాడని వెల్లడించారు. ఉర్దూ, హిందీ కఠినమైనవి అని కాదని, భాషను నేర్చుకునే ఓపిక తగ్గిపోయిందని, ఇంగ్లీషు విషయంలో కూడా ఇదే. జరుగుతుందన్నారు. ముషాయిరాలో కూర్చుంటే సమయం కూడా ఏర్పడదని, మనసుకి ఎంతో ప్రశాంతత దొరుకుతుందని ఉల్లాసంగా ఉంటుందన్నారు. రాజకీయ నాయకులకు వారి ముందే నవ్వుతూ కవిత్వంలో విమర్శించే ఆయుధమే ముషాయిరని షబ్బీర్ అన్నారు. ముషాయిరా ద్వారా బడుగు బలహీన వర్గాల సమస్యలు జీవన విధానం కళ్ళ కు కట్టినట్టుగా కవులు వినిపిస్తారని, ఈవి ప్రజలను సంఘటితం చేస్తాయి దీంతో ప్రభుత్వాలు కూడా కూలుతాయని అన్నారు. ముషాయరా ఓపికతో వినే చదివే అలవాటు చేసుకోవాలని కవులను సన్మానించాలి ప్రోత్సహించాలని సూచించారు.

# తప్పిదాల్లే కుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

(మొదటి పేజి తరువాయి)

ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఓటర్ నమోదు బిఎల్ ఓ తీరును పరిశీలిం చారు. ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓ, సూపర్వైజర్లకు సూచించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు జాబితా నుండి తొలగింపుపై పరిశీలించుకోవాలని అన్నా రు. అనంతరం కలెక్టర్ బాల్కొండ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిం చారు. రైతు వారీగా ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపుల వివరాలతో కూడిన రిజిస్టర్ ను పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు రవాణ చేసిన వివరాలతో కూడిన ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. వెంటది వెంట ఓపీఎంఎస్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సన్నధాన్యం, దొడ్డుధాన్యం వివరాలను ఆన్లైన్ నమోదు సందర్భంగా జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, బాల్కొండ ఎంపీడీఓ విజయభాస్కర్, తహాశీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# హర్యానా గవర్నర్ కు స్వాగతం పలికిన బోధన్ ఎమ్మెల్యే

(మొదటి పేజి తరువాయి)

పూలమాల శాలువతో ఘనంగా ఎమ్మెల్యే సన్మానం చేపట్టారు. అనంతరం రామాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ... చేపడుతున్నటువంటి స్మృతి మందిర నిర్మాణానికి అభివృద్ధి కొరకు సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ ఠాణా పరిదిలో విఆర్ఈసీ కాలేజీ వద్ద గల నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.మృతుడు సుమారు 25 రోజుల క్రితం చనిపోయినట్లు పోలీసులు నిర్ధారించారు.వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాలు ఉంటుందన్నారు.మృతుని ఒంటిపై బ్లు,బ్లాక్,హ్యాష్ కలర్ గల చెక్స్ షర్ట్ మరియు పింక్ కలర్ గల జార్కిన్ ధరించడం జరిగిందన్నారు.మృతిని గురించి సమాచారం తెలిస్తే మాక్లూర్ ఠాణా కు సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య మాక్లూర్**



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మండలంలోని దర్మోర గ్రామానికీ చెందిన బట్టు శ్రీకాంత్ (28) జన్నేపల్లి నుండి ధర్మోర వెళ్తుండగా చిక్లీ గ్రామ శివారులో బైక్ అదుపు తప్పడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి నర్సయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి

- నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
- నిజామాబాద్ పట్టణంలో నరేందర్ రెడ్డి విస్తృత పర్యటన



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఎన్నికల సమయంలో నిరుద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పట్టణంలో పలు పాఠశాలలను, గ్రంథాలయాలను సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని, షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ యువత కు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు. ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.. ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.





# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**సూర్య,భీమ్గల్ :**

ప్రతి యేటా క్షేత్రం ఆదాయం పెరుగుతున్నా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలేదని భీమ్గల్ సర్వసమాజ్ కమిటీ సభ్యులు ప్రశ్నించారు. శనివారం సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు. కాంగ్రెస్, బీజేపీ నాయకులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు ఆలయ ధర్మకర్తలతో సమావేశం అయ్యారు. ప్రతి యేటా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సారి నిర్వహించే ఉత్సవాల్లో టోల్ టాక్స్ ను ఏడాది పాటు కొండకు వచ్చే భక్తుల నుండి వసూలు చేయాలనే నిర్ణయం తో పాటు జాతర లో ముఖ్యమైన రోజుల్లో ప్రత్యేక దర్శనం పేరిట రూ వెయ్యి టికెట్ ఏర్పాటు చేయాలనే నిర్ణయాలను తప్పుబట్టారు. అందరి సూచనలు తీసుకున్న అర్చకులు టోల్ టాక్స్ వసూలు కేవలం జాతర రోజుల్లోనే వసూలు చేసేందుకు అంగీకరించారు. ప్రత్యేక దర్శనం పేరిట వెయ్యి



రూపాయలు వసూలు చేసేందుకు తీసుకున్న నిర్ణయం ఉపసంహారించుకున్నారు. జాతర తరువాత మరో మారు సమావేశం ఏర్పాటు చేసి అన్నసత్రం లో మార్పులు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఆలయం అభివృద్ధి చెందుతున్న ఆలయానికి వచ్చే భక్తులకు మౌలిక వసతులు స్నానాల గదులు, బాత్ రూమ్ ల నిర్మాణం, వసతి గృహాలు లేక ఇబ్బంది అవుతుందని, వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల కొందరు అర్చకులు అమర్యాదగా ప్రవర్తిస్తూ వారిని మానసికంగా ఇబ్బంది కి గురి చేస్తున్నారని పిర్యాదు చేశారు. ఆలయం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నసత్రం లో కూడ కొందరు భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తన చేస్తున్నారని, అన్నసత్రం లో ఆహారం నాణ్యత పెంచాలని కోరారు. ఆలయానికి వచ్చే ఆదాయం, వ్యయం, బంగారు తదితర వాటి లెక్కలు బహిర్గత పరచాలని చెప్పారు. భక్తుల సౌకర్యం కొరకు దాతలు నిర్మించిన గదులను భక్తులకు ఉపయోగపడేలా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం టోల్ టాక్స్ తో పాటు దర్శనం రుసుము రద్దు చేస్తున్నామని, మిగితా సమస్యలు పరిష్కారం కొరకు జాతర తరువాత మరోమారు సమావేశం అయ్యేందుకు ఒప్పుకున్నారు. ఈ సమావేశం లో ఆలయ అర్చకులతో పాటు సర్వసమాజ్ కమిటీ కార్యవర్గం, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, వివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలి

## - రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లో డాటా ఎంట్రీలో పనిచేస్తున్న ఉద్యోగులు.. ఈరోజు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మరియు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ గారి మరియు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజు గారు జిల్లా ఉపాధ్యక్షులు .ఎల్. దశరథ్ దుబాస్ రాములు గారి ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం మరియు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని 90% పైబడిన నిరుపేదలకు రేషన్ బియ్యాన్ని అందించడంలో తొమ్మిది పది గంటలు పనిచేస్తూ ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని పని భారం తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు మరియు ఏఐటీయూసీ నాయకులు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డాటా ఎంట్రీ ఉద్యోగులు. ఎం శ్రీకాంత్ పి సాయికుమార్ వై భవన్ సాయి . వి రమణారెడ్డి జె శ్రీకాంత్ బి కాంతం రెడ్డి ఎం కృష్ణ బి ప్రసాద్ తేజ కె శివ రాజ్ జి నిఖిల్ గౌడ్ కే సతీష్ జె దయానంద్ ఎస్ ప్రదీప్ కుమార్ డి రాజేశ్వర్ జి రజిత పి బాలరాజు ఏ విశాల్ తోట సతీష్ ఎన్ నాగేష్ నాయక్ ఎం రమేష్ బి శ్రీనివాస్ సి శ్రీకాంత్ రెడ్డి పి దేవరాజ్ గౌడ్ బాలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పురుగుల మందు తాగి.. చికిత్స పొందుతూ యువకుని మృతి

**సూర్య నాగిరెడ్డిపేట**



పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట గ్రామానికి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన మంగలి లక్ష్మణ్ (23) సంవత్సరాలు. గుర్తుతెలియని విషం మందు తాగి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. మంగలి చంద్రయ్య కుమారుడు లక్ష్మణ్తో తనకు ఏప్రిల్లో వివాహం జరిగిందని, గత నెల 27న దీపావళి పండుగ సందర్భంగా భార్య మౌనిక తన భర్త లక్ష్మణ్తో కలిసి తన పుట్టింటి అయిన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ గ్రామానికి వెళ్లారని, చంద్రయ్య గత నెల 29న ఫోన్ చేసి పూజకు ఇంటికి వస్తావని తన భర్తను అడిగాడని అదేరోజు తన భర్త లక్ష్మణ్ నాగిరెడ్డిపేట్కు వచ్చాడని, అదేరోజు లక్ష్మణ్ అపస్మారక స్థితిలో ఇంట్లో పడి ఉండడాన్ని తన బావ సాయికృష్ణ గుర్తించారని వెంటనే కుటుంబసభ్యులతో గోపాల్పేట్, హైదరాబాద్లోని కొంపల్లి, రినో ఆస్పత్రిలో చికిత్స చేయించి 31న ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో సభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. నవంబర్ 10 న సుమారు 12 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, జీవితంపై విరక్తి చెంది విషం తాగి చనిపోయాడని మృతుని భార్య మౌనిక ఫిర్యాదులో పేర్కొందని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# కామారెడ్డి టోల్ ప్లాజా వద్ద లారీలో పేలిన బ్యాటరీ

## - డ్రైవర్ కు త్రుటిలో తప్పిన ప్రమాదం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో లోని టోల్ ప్లాజా వద్ద నిలిపి ఉన్న లారీ లో బ్యాటరీ పేలిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న టోల్ ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజామున ఆపి ఉన్న లారీలో బ్యాటరీ పేలింది. ఆ సమయంలో లారీ డ్రైవర్ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ రోడ్డు పక్కన పడుకొని ఉండడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు అంతకుముందు అదే లారీ నుంచి పదివేల విలువగల డీజిల్ను గుర్తుతెలి యందుకెళ్ళినట్లు లారీ డ్రైవర్ తోపాటు టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. బికనూర్ టోల్ ప్లాజా వద్ద గత కొన్ని రోజులుగా దాబా హోటల్ వద్ద లారీలను నిలిపి లారీ డ్రైవర్లు నిద్రపోతుండగా లారీల్లో ఉన్న డీజిల్ గుర్తు తెలియని దుండగులు చోరీ చేస్తున్నారు. ఈ సంఘటనలు నిత్యకృత్యం అవుతున్న పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి నెల కనీసం 10 లారీల్లో డీజిల్ చోరీ జరుగుతుందని స్థానికులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

# నేడే పాత్రికేయులకు సన్మానం

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని ఎమ్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో నేడు అబుల్ సలాం ఆజాద్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ జిల్లా వక్ బోర్డు డైరెక్టర్ మహమ్మద్ నసీర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడారు. మౌలానా అబుల్ సలాం ఆజాద్ 1888 నవంబర్ 11 న మక్కాలో జన్మించాడని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడని, ప్రఖ్యాత పండితుడు, కవి, మరియు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దు, హిందీ, పెర్షియాన్, బెంగాలీ, మొదలగు భాషల్లో ప్రావిన్యుడని చెప్పారు. ఇంతటి మహాను భావుని జయంతి సందర్భంగా పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం చేప ట్టాలనే ఉద్దేశ్యం తో నిర్వహిస్తున్నట్లు నసీర్ చెప్పారు. పాత్రికేయ వృత్తి ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కొందరు మండల పాత్రికేయులను ఎంపికచే యడం జరిగిందన్నారు. వీరు చేస్తున్న వృత్తి కి గౌరవమిస్తు షాల్వా, మెమో ంటోలతో సత్కారించాబోతున్నట్లు నసీర్ స్పష్టం చేశారు. ఈ సమావేశ కార్య క్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నా, ముఖీద్ పాల్గొ న్నారు.

# చురుకుగా కొనసాగుతున్న సామాజిక ఆర్థిక కుల సర్వే

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం అధికారులు ఇంటింటి సర్వేను చురుకుగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని మల్లుపల్లి గ్రామంలో ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోరెడ్డి మోహన్ రెడ్డి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సర్వే బృంద సభ్యులు పాల్గొన్నారు. మండలంలో కొనసాగుతున్న సర్వేను ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రజిత ఎప్పటికప్పుడు పరిశీలించారు.

# రాయిని కూడా శిల్పంగా మార్చే ఘనత ఆర్ఎస్ఎస్ దే

## - హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**04 సూర్య రెంజల్ :**

ఒక రాయిని కూడా శిల్పంగా మార్చే ఘనత కేవలం ఆర్ఎస్ఎస్ దే అని హర్యానా గవర్నర్ ,కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలరామ్ హెడ్గేవార్ పూర్వికుల స్వస్థలమైనటువంటి స్మృతి మందిర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఒక రాయిని



కూడా శిల్పంగా మార్చే ఘనత కేవలం ఆర్ఎస్ఎస్ కు దక్కుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ లో క్రమశిక్షణతో కూడినటువంటి నైపుణ్యాలతో పాటు, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. తాను కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్త నుండి నేడు గవర్నర్ గా ఎదగడానికి కారణం క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందడంతోనే జరిగిందన్నారు. ఆయన జన్మస్థలంలో స్మృతి మందిర నిర్మాణంలో విద్య, వైద్యం, యువకులకు శిక్షణ, ఉపాధి కల్పించడం కొరకు చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టే కార్యక్రమంలో దేశ యువత తో పాటు, దేశ ప్రజలు కూడా భాగ్యస్వాములు కావాలన్నారు. కందకుర్తి పర్యాటక కేంద్ర



ఏర్పాటుకు కృషి చేస్తానని, స్మృతి మందిర నిర్మాణానికి కూడా స్వచ్ఛంద సంస్థలతో పాటు, ఆర్ఎస్ఎస్ తో పాటు, ప్రభుత్వాల సాయ సహకారాలతో నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ నిర్వాకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

**సూర్య రెంజల్ :**

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు లో భాగంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికను చేసినట్లు మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి తెలిపారు.



ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సగ్గు వెంకట్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలిపి, కార్యకర్తలతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గ్రామ అధ్యక్షులు వెంకట్ అన్నారు. తన ఎన్నికకు కృషి చేసినటువంటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ మైనార్టీ అధ్యక్షులను రజాక్ ను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు గైని సాయిలు, సమీ, అజమ్, ప్రధాన కార్యదర్శులు చందూర్ సాయన్న, అహ్మద్, సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుర్మే శీను, తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి, సల్మాన్, రవి, వేణు, షబ్బీర్, సురేష్, కాజా మియా, తదితరులు ఉన్నారు.

## లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సిలమంతుల స్వప్న

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా సిలమంతుల స్వప్నను ఎన్నుకోవడం జరిగిందని లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్ తెలిపారు. ఆదివారం లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అరుణల ఆధ్వర్యంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షురాలుగా మన్నె లక్ష్మి,అడ్డి శోభ, సెక్రటరీగా పోచబోయిన కవిత,కేతావత్ లావణ్య, కార్యవర్గ సభ్యులుగా వడ్ల పద్మ, బేస్త పవిత్ర,కంది సాయవ్వ,బండ ఎల్లవ్వ,కాట్రోత్ అంగూరి,లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,కౌడ రవి,నాగరాజ్, శ్రీనివాస్ గౌడ్,అట్టెం శ్రీను రవి, బైరయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. ఆదివారం మండలానికి సంబంధించిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు షబ్బీర్ అలీ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి, అందే దయాకర్ రెడ్డి, మద్ది సూర్యకాంత్ రెడ్డి, జీవన్ నాయకులు ఉన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్అలీ కామారెడ్డి నియోజకవర్గానికి



చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో ఈరోజు దాదాపు 150 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందిఅని అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత మేలు కలిగిస్తాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బేశ జాలాలకు వెళ్ళమని పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షులు పండ్ల రాజు మండల పార్టీ అధ్యక్షులుగూడెం శ్రీనివాస్ రెడ్డి ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాంబార్ ప్లాంట్ లో చోరీ

**సూర్య మాక్లూర్**

మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో గల డాంబార్ ప్లాంట్ లో శనివారం రాత్రి దొంగలు చొరికి పాల్పడ్డారు.ప్లాంట్ లో కేబుల్ వైర్లను కత్తిరించి దొంగిలించారు.ప్లాంట్ బాధితులు మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## త్రిలింగేశ్వరాలయంలో నిజామాబాద్ జిల్లా జడ్జీ ప్రత్యేక పూజలు.

**సూర్య, నాగిరెడ్డి పేట్**

కార్తీక మాసం సందర్భంగా నిజామాబాద్ జిల్లా జడ్జి శ్రీమతి సునీత కుంచాల నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూరు గ్రామ శివారులోని అతిపురాతన ఆలయమైన త్రిలింగేశ్వరాలయాన్ని ఆదివారం ధర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు.అభిషేకము చేసి కార్తీక దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి గల ఈ ఆలయాన్ని కార్తీక మాసం సందర్భంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, ఆలయ పూజారి మల్లికార్జునప్పు, నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ , ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను స్వాగతిస్తున్నం

**సూర్య, భీమ్‌గల్**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సామాజిక, కుల గుణన, ఆర్థిక, సర్వే ని స్వాగతిస్తున్నమని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి గంగాధర్ తెలిపారు.ఈ సర్వే భారత రాజ్యాంగం ప్రకారం సబ్బండ వర్గాల ప్రజలకు సామాజిక ప్రగతికి కావాల్సిన వాటాని సాధించుకోవడానికి దోహదం పడుతుందని అన్నారు.



## చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి

**సూర్య మాచారెడ్డి**

మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం విద్యార్థులకు సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులు స్వామివారి మూల బావిలో స్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి స్వామివారికి కోరమీసాలు కండ్లు పట్టినామాలు పట్టు పంచలు సమర్పించి కుంకుమ పూజలు జరిపించుకుని ఓడి బియ్యాలు పోసుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు నరసింహచార్యులు పరందమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2024-25 స్పెషల్ క్యాంపెయిన్ డేస్

**సూర్య రాజంపేట**

2024-25 స్పెషల్ క్యాంపెయిన్ డేస్ – తలమడ్ల గ్రామంలో రెండవ శనివారం మరియు ఆదివారపు కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు స్పెషల్



క్యాంపెయిన్ డేస్ గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈ సందర్భంగా, రెండవ శనివారం మరియు ఆదివారం రోజుల్లో, రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో ఈ కార్యక్రమాల నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడానికి అనేక చర్యలు చేపట్టడం జరిగింది.

**తాసిల్దార్ అనిల్ కుమార్ సందర్శన**

స్పెషల్ క్యాంపెయిన్ డేస్ కార్యక్రమం సందర్భంగా, కామారెడ్డి జిల్లా తాసిల్దార్ అనిల్ కుమార్ తలమడ్ల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన గ్రామంలోని సమస్యలను సమీక్షించారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు మరియు సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. తలమడ్ల గ్రామంలో ప్రజలతో ఆయన మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

**ఆరేపల్లి తండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

తలమడ్ల గ్రామ సబ్ సెంటర్ అయిన ఆరేపల్లి తండాలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా తాసిల్దార్ అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ధాన్యం కొనుగోలులో జరుగుతున్న పరిస్థితులను పరిశీలించి, రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. వరి ధాన్యం నిల్వ, తూకాలు, ధరలు, మరియు ఇతర అవసరాలు నెరవేర్చే విధంగా ఈ కేంద్రం పనితీరును ఆయన సమీక్షించారు. మండల గిర్ధవర్ లక్ష్మయ్య గారి పాల్గొనడం. ఈ సందర్శనలో మండల గిర్ధవర్ లక్ష్మయ్య కూడా పాల్గొన్నారు. ఆయన తాసిల్దార్ తో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.